# Visit of Minister of State for External Affairs Shri V. Muraleedharan to the People's Democratic Republic of Algeria (September 15-17, 2021)

September 14, 2021

# విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్, పీపుల్స్ డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ అల్జీరియా పర్యటన (సెప్టెంబర్ 15-17, 2021)

సెప్టెంబర్ 14, 2021

1. విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి (ఎంఓఎస్) శ్రీ వి. మురళీధరన్, 2021 సెప్టెంబర్ 15-17 తేదీల్లో పీపుల్స్ డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ అల్జీరియాలో అధికారిక పర్యటన జరపనున్నారు. ఈ దేశానికి ఆయన మొట్టమొదటి పర్యటన ఇది.

2. ఎంఓఎస్ ఈ పర్యటన సందర్భంగా, అల్జీరియా ప్రధాన మంత్రి గౌరవనీయ శ్రీ ఐమీన్ బెనాబ్దెరామనేను కలుసుకుంటారు అలాగే విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ రామ్టానే లామామ్రా ఇంకా ఇతర ప్రముఖులతో ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు పరస్పర ప్రయోజనం కలిగిన అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరుపుతారు. ఈ పర్యటన సందర్భంగా అల్జీరియాలో నివసిస్తున్న భారతీయ పౌరులతో కూడా ఆయన సంభాషిస్తారు.

3. వలసవాదానికి వ్యతిరేకంగా భారత్ మరియు అల్జీరియాలు జరిపిన ఉమ్మడి చారిత్రక పోరాటం ద్వారా విస్తృతంగా పెనవేసుకున్న అద్భుతమైన సహకారాత్మక సంబంధాలను ఇరు దేశాలు కలిగి ఉన్నాయి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు 1962లో నెలకొల్పబడ్డాయి, అదే సంవత్సరంలో అల్జీరియాకు స్వాంతంత్ర్యం లభించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత్ మరియు అల్జీరియా మధ్య 1.39 బిలియన్ డాలర్ల విలువైన ద్వైపాక్షిక వాణిజ్యం జరిగింది. అల్జీరియాలోని విభిన్న రంగాల్లో అనేక భారతీయ కంపెనీలు కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలకు నూతనోత్తేజాన్ని అందించేందుకు ఈ పర్యటన దోహదం చేస్తుందని భావిస్తున్నారు.

**న్యూఢిల్లీ**

**సెప్టెంబర్ 14, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.